UTF

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

A.P.UNITED TEACHERS' FEDERATION

చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002

ఇ-మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763

**Shaik Sabjee** 9440016343 | **P. Babu Reddy** 9490300650


ప్రచురణార్థం

తేది: 16.02.2020

# రాజ్యాంగబద్ధంగా మహిళా హక్కులను కాలరాస్తున్న
# కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టండి

**- యుటియఫ్ రాష్ట్ర మహిళా విభాగం**

ఫిబ్రవరి 16న విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.నాగమణి అధ్యక్షతన యుటియఫ్ మహిళా విభాగం రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. సమావేశం ప్రాధాన్యతను ఆమె వివరించారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల రాజ్యాంగ హక్కులను పరిరక్షించే కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ దేశానికి నష్టదాయకమైన పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకించాలని, మేధావులుగా అవగాహన అవసరం అని అన్నారు. ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్. అరుణ కుమారి సందేశమిచ్చారు.

యుటియఫ్ సీనియర్ నాయకులు కె.విజయగౌరి మాట్లాడుతూ మహిళల హక్కులను కాలరాసి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలుగజేస్తున్న భారత పాలకులు అనే అంశంపై పేపర్ ప్రజంటేషన్ ఇచ్చారు. పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మరో పోరాటం అవసరం అన్నారు.

యుటియఫ్ రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ ఎస్.ఎస్.నాగమణి భవిష్యత్ కార్యాచరణ ప్రతిపాదనలు పెట్టారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం, సిపిఎస్‌పై పోస్ట్‌కార్డు క్యాంపెయిన్, మార్చి 3న ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఏ.ఎన్.కుసుమకుమారి మాట్లాడుతూ శాస్త్రీయ అంశాలను నిరంతరంగా అవగాహన పెంచుకోవాలన్నారు. రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.లీల, ధనలక్ష్మి, రాజామణి, కనకదుర్గలతో పాటు 13 జిల్లాల మహిళా విభాగం కన్వీనర్లు, సహాధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఇట్లు

భవదీయులు

(షేక్ సాబ్జీ)
అధ్యక్షులు

పి. బాబురెడ్డి
(పి.బాబురెడ్డి)
ప్రధానకార్యదర్శి